

అయోధ్య అక్షితల కలశానికి పూజలు

అయోధ్య నుంచి వచ్చిన అక్షింతల ఊరేగింపు వేడుకను ఆదివారం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, బీజేపీ కార్యకర్తలు, వీహెచ్‌పీ నాయకులు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకర్‌రావు, పిట్ల మనోహర్, దాకన్న, సాయి, రామభక్తులు పాల్గొన్నారు. – మూసాపేట:

స్థానికుల విజ్ఞప్తి మేరకే కమ్యూనిటీహాల్‌ను నిర్మించాం



రామారావునగర్‌లో నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించిన అనంతరం కాలనీవాసులతో ఎమ్మెల్యే

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: రామారావునగర్ కాలనీలో రూ.10లక్షల అంచనా వ్యయంతో ఎమ్మెల్యే నిధులతో నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను ఆదివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ... స్థానికుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే సీడీపీ ఫండ్స్ రూ.10లక్షలను మంజూరు చేశామన్నారు. కమ్యూనిటీహాల్‌లో చిన్న చిన్న సమావేశాలు, శుభ కార్యక్రమాలు నిర్వహించుకోవటానికి అనువుగా ఉంటుందన్నారు. కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రామారావుకాలనీ అధ్యక్షులు రాజు, సత్య శంకర్, జయప్రసాద్, శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రావు, నాగరాజు, మహేందర్‌రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముద్దం నర్సింహయాదవ్ జన్మదిన వేడుకలు



కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న సత్యనారాయణ, బలరాజ్, నాగేష్, నరేందర్‌గౌడ్, నర్సింగ్‌రావు



ఓల్డ్‌బోయిన్‌పల్లి: ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, అభిమానులతో కలిసి కొండపోచమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనతో బర్త్ డే కేక్‌ను కట్ చేయించారు. అనంతరం పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, అభిమానుల మధ్య పుట్టిన రోజు జరుపుకోవడం సంతోషంగా ఉందని కార్పొరేటర్ అన్నారు. అంతకుముందు కొమురవెల్లి మలన్నను దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్‌గౌడ్, మక్కాల నర్సింగ్‌రావు, కర్రె జంగయ్య, హరినాథ్, బుర్రి యాదగిరి, మక్కాల సత్యనారాయణ, నాగేష్ ముదిరాజు, బలరాజు పోచయ్య, ఇబ్బు, ఖాదీర్, రాజుగౌడ్, గణేష్, మన్నె ఉదయ్‌యాదవ్ పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలపై అవగాహన



వివేకానందనగర్‌లో గుండె సమస్యలపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ బి.హైగ్రీవ్‌రావు

ఆల్విన్‌కాలనీ: వీరవల్లి బుల్లెమ్మా కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ వి.అంకినీడు ప్రసాద్ ఆధ్వర్యంలో వివేకానందనగర్‌లోని సీనియర్ సిటిజెన్స్ పార్కులో గుండె సమస్యలు, మధుమేహం, ఇతర ఆరోగ్య సమస్యలను ముందుగా గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీనియర్ కన్సల్టెంట్, కార్డియాలజిస్టు, ఎలక్ట్రోఫీషియోలో జిస్ట్ కిమ్స్ హాస్పిటల్ వైద్యులు బి. హైగ్రీవ్‌రావు ఆదివారం సీనియర్ సిటిజెన్స్‌కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎస్ అసిస్టెంట్ కమిషనర్ సీజీఎస్టీ మనోహర్‌రెడ్డి, బాలానగర్ అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, రిటైర్డు అసిస్టెంట్ కమిషనర్ బి. ఉదయ్‌కుమార్, వివేకానందనగర్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డీవీవీ సత్యనారాయణరెడ్డి, మాజీ సెక్రటరీ జి. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవాడ సమస్యలను పరిష్కరించాలి



మంత్రి శ్రీధర్‌బాబుకు సమస్యలు వివరిస్తున్న నాయకులు

సాక్షి,సిటీబ్యూరో: నగరంలోని బాలనగర్ పారిశ్రామికవాడ సమస్యలను పరిష్కరించాలని చిన్నతరహా, సూక్ష్మ పరిశ్రమ ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం అధికార కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ జహంగీర్ జిల్లా మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లారు. పారిశ్రామికవాడల్లో నెలకొన్న దీర్ఘకాలి అనేక సమస్యలు నెలకొన్నాయని, పరిశ్రమలకు ఆర్థిక సాయం కూడా లేకుండా పోయిందన్నారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

108వ మన్ కీ బాత్



మన్ కీ బాత్ వింటున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాయినేని సూర్యప్రకాష్‌రావు

కూకట్‌పల్లి: ప్రతి నెలా చివరి ఆదివారం ప్రసారమైన ప్రధాని నరేంద్ర మోదీ ×మన్ కీ బాత్×108వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని బీజేపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాయినేని సూర్యప్రకాష్‌రావు ఆయన కార్యాలయంలో బీజేపీ సీనియర్ నాయకుడు పాపారావుతో కలిసి వీక్షించారు. అనంతరం సూర్యప్రకాష్ మాట్లాడుతూ.. 108 అనే సంఖ్యకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. ప్రధాని 108వ ఎపిసోడ్‌కు కూడా అంతే విశిష్టత ఉందన్నారు. ఈ ఎపిసోడ్ అనంతరం జనవరి 22వ తేదీ అయోధ్యలో జరిగే శ్రీరాముని పండుగలో అందరం పాల్గొనాలని తెలిపారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ నూతన సంవత్సరంలో తాము తీసుకున్న నిర్ణయాలతో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమై జీవితంలో మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ జీవితంలో ముందుకు వెళ్లడానికి తాము నిర్దేశించుకున్న ప్రణాళికతో విజయతీరాలకు చేరాలని ఆకాంక్షించారు.

వైభవంగా అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం



ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ అయ్యప్పస్వామి దేవాలయం 32వ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. దేవాలయ కమిటీ చైర్మన్, గురుస్వామి వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో అరుణ్ గురుస్వామి, యోగశ్వర శర్మతో మహా పడిపూజ, 108 కళశాల పూజ నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది.

ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు



ఎమ్మెల్యే గాంధీతో వర్‌టెక్స్ ప్లెజెంట్ అపార్టుమెంట్ అసోసియేషన్ వాసులు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలోని వర్‌టెక్స్ ప్లెజెంట్ అపార్టుమెంట్ అసోసియేషన్ వారు కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావుతో కలిసి ఆదివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమ్యూనిటీహాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోనేరు రాగప్రసాద్, శ్రీనివాస్, అపార్టుమెంట్ వాసులు శ్రీనివాస్, బద్రి, రామచంద్ర, అపార్టుమెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

12న పూజ సామగ్రి దుకాణాల ఏర్పాటుకు వేలం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి గ్రామంలో వేంచేసియున్న ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరీ దేవస్థానం నారాయణ ఆశ్రమంలో కొబ్బరికాయల వేలం వేయనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 12వ తేదీ శుక్రవారం ఉదయం 11గంటలకు దేవస్థానంలో ఈ వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. కొబ్బరికాయాలు, పూజ సామగ్రి అమ్ముకొనుటకు ఈ సంవత్సరం జనవరి 15 నుంచి వచ్చే సంవత్సరం 14వ తేదీ వరకు అనగా ఒక సంవత్సరం పాటు రూ.20వేల దరావత్తు చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ దరావత్తు సొమ్మును డీడీ లేదా నగదు రూపంలో చెల్లించగలరని తెలిపారు.

శుభాకాంక్షలు



మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న శుభాకాంక్షలు తెలిపిన పల్లపు వేణు

మోతీనగర్: తెలంగాణ ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఆదివారం సచివాలయంలో కూకట్‌పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో అల్లాపూర్ డివిజన్ యువజన విభాగం అధ్యక్షుడు పల్లపు వేణు, సీనియర్ నాయకుడు సుంకన్న పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ కేలండర్, డైరీ ఆవిష్కరణ

బాలానగర్: జేఎన్‌టీయూలో ఆదివారం నూతన సంవత్సర కేలండర్, డైరీని వీసీ డా. కట్టా నరసింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ డా. గోవర్ధన్, యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ అకడమిక్ డా. లక్ష్మణ్‌రావు, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.విజయకుమార్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, పలు డిపార్టుమెంట్‌ల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఆశలు, ఆశయాలతో ముందుకెళ్దాం

జిల్లా కలెక్టర్ గౌతమ్



సాక్షి, మేడ్చల్ జిల్లా: నూతన సంవత్సరంలో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో రాణించి సుఖసంతోషాలతో విలసిల్లాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను తీసుకెళ్లే లక్ష్యంతో పని చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేస్తూ..జిల్లాను అగ్రభాగంలో నిలిపేందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. సంక్షేమంతోపాటు విద్య,వైద్యం, పరిశ్రమలు,వ్యవసాయం,విద్యుత్తు రంగాలను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లుతామన్నారు. ఈ సంవత్సరంలో ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని వాటిని సాధించే దిశగా ముందుకు సాగుతామన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం -2024 లో ప్రజలు కొత్త ఆలోచనలు, సరికొత్త నిర్ణయాలు, ఆశలు, ఆశయాలతో ముందుకెళ్లాలని ఆయన కోరారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరంలో అధికారులు ,ఉద్యోగులు మరింత ఉన్నతాశయాలను సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు.

కొత్త సంవత్సరం.. కొత్త సర్కారు!

కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలకు కలిసొచ్చేనా?



ధర్నా చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు (ఫైల్)

ఉస్మానియా యూనివర్సిటీ: పర్మనెంట్ కోసం పదేళ్లు పోరాడి అలసిపోయినా ఓయూ కాంట్రాక్టు ఉద్యోగులకు కొత్త సంవత్సరంలో కొత్త సర్కారు పాలనలో 25 ఏళ్ల క్రమబద్ధీకరణ సమస్య తీరి వారి కుటుంబాలకు కలిసొచ్చేనా అని పలువురు సిబ్బంది సందేహం వ్యక్తం చేశారు. ఆదివారం సాక్షితో కాంట్రాక్టు అధ్యాపక నేతలు డాక్టర్ పరుశురామ్, డాక్టర్ ప్రేమయ్య మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి స్వరాష్ట్ర నేతల పదేళ్ల పాలనలో యూనివర్సిటీలలో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు, ఉద్యోగులు మోసపోయిన్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇంటర్, పాలిటెక్నిక్, డిగ్రీ కాలేజీల్లో పని చేసే కాంట్రాక్టు అధ్యాపకులను పర్మనెంట్ చేసి కేవలం వర్సిటీల సిబ్బందిని పక్కన పెట్టారని కొత్త ఏడాదిలో నైనా ఉద్యోగాలు పర్మనెంట్ కావాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఓయూ పూర్వ విద్యార్థులకు సన్మానం



ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్‌లోని ఇంజినీరింగ్ కాలేజీలో జరిగిన గ్లోబల్ అలుమ్ని మీట్-2023లో పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కళాశాల అసెంబ్లీ హాల్లో అలుమ్ని అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 1956 బ్యాచ్‌కు చెందిన సివిల్ ఇంజినీరింగ్ విభాగం పూర్వ విద్యార్థులు ఐఐటీ ఢిల్లీ ప్రొ.సీతారాములు, సీనియర్ ఇంజినీర్ వి.రామకిషన్‌రావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ వీసీ ప్రొ.రామచంద్రం, వీసీ ప్రొ.రవిందర్, ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరామ్ వెంకటేష్, అలుమ్ని అధ్యక్షులు డాక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

శ్రీదేవికి డాక్టరేట్



ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కాలేజీలోని ఎంబీఏ విభాగం నుంచి సందా శ్రీదేవికి పీహెచ్‌డీ డాక్టరేట్ డిగ్రీ పట్టా లభించింది. ఎంబీఏ అధ్యాపకులు ప్రొ.సంపత్ కుమార్ పర్యవేక్షణలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో మహిళల కెరీర్ పురోగతిలో ఎదుర్కొంటున్న అడ్డంకులు అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ అందుకున్నారు.